క్లుప్తంగా

నిత్యావసర సరకుల పంపిణీ



బాధిత కుటుంబాలకు పంపిణీ చేస్తున్న నిత్యావసరాలు

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లో తమ ఆప్తులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు దాతలు నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. ఇటీవల మండలంలోని తామరపల్లి గ్రామానికి చెందిన ఉందుర్తి నాగేశ్వరరావు, అద్దంపల్లి గ్రామానికి చెందిన మాసాబత్తుల అప్పారావు మృతి చెందారు. వీరి కుటుంబాలకు రామచంద్రపురానికి చెందిన పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా డొక్కా సీతమ్మ ఆసరా పథకంతో నిత్యవసరాలు, బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, చిర్రా రాజ్‌కుమార్, పోలిశెట్టి పెదబాబు, భరత్, సూరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తోట దీపావళి శుభాకాంక్షలు



తోట త్రిమూర్తులు

మండపేట: ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అందరి ఇంటా ఆనందపు కాంతులు విరజిమ్మాలని ఆయన ఆకాంక్షించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు పేలుడు టపాసులు ఇవ్వకుండా వెలుగులు పంచే క్రాకర్స్ ఇచ్చి వేడుకను సంతోషకరంగా జరుపుకోవాలని కోరారు. .

అనధికార దుకాణాలపై దాడులు

కాజులూరు: మండలంలోని కోలంకలో అనుమతులు లేకుండా మందుగుండు సామాగ్రి విక్రయిస్తున్న రెండు దుకాణాలపై దాడులు చేసి కేసులు నమోదు చేసినట్టు గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఎస్సై పత్రికలకు విడుదల చేసిన వివరాల ప్రకారం స్థానికుల ఫిర్యాదు మేరకూ కోలంకలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో అనధికార మందుగుండు నిల్వ చేసిన రెండు దుకాణాలపై దాడులు నిర్వహించగా రూ.48,500 విలువైన సరకు పట్టుకున్నామన్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు.

బీజేపీ క్రియాశీల సభ్యత్వ సహ ప్రముఖ్‌గా వల్లభనేని

మండపేట: బీజేపీ క్రియాశీల సభ్యత్వాల సహ ప్రముఖ్‌గా ఆ పార్టీకి చెందిన వల్లభనేని రవీంద్రబాబును నియమించినట్టు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండపేటలో ఆయన సభ్యత్వ నమోదు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు సూచనల మేరకు పార్టీ క్రియాశీల సభ్యత్వాలకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మద్దుల సుబ్బారావు, వెత్సా ప్రసాద్, శాకా శ్రీనివాస్, నరాల రాంబాబు, నామాల శ్రీనివాస్, సూరంపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం స్వాధీనం



మృతుడు ఖండవల్లి కాశీ విశ్వనాథం (ఫైల్)

కపిలేశ్వరపురం: కోరుమిల్లి బ్యాంక్ కెనాల్‌లో గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 28న స్నానానికి దిగిన గ్రామానికి చెందిన ఖండవల్లి కాశీ విశ్వనాథం (67) ప్రమాదవశాత్తూ జారి పడ్డాడు. కాగా బుధవారం గ్రామంలోని లాకుల సమీపంలో మృతదేహం తేలి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. భార్య సూర్య నాగమణి ఫిర్యాదు మేరకు అంగర ఎస్సై డి.రవి కుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి.రవికుమార్ తెలిపారు. మృతుడు విశ్వనాథంకు భార్య, కుమార్తె ఉన్నారు.

బెల్ట్ షాపులను వెంటనే కట్టడి చేయాలి




మేడిశెట్టి ఇజ్రాయెల్

కె.గంగవరం: గ్రామాల్లో కుప్పలుగా వెలసిన బెల్ట్ షాపులను వెంటనే కట్టడి చేయాలని జిల్లా ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కన్వీనర్ మేడిశెట్టి ఇజ్రాయెల్ అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందన్నారు. బెల్ట్‌షాపులు నిర్వహించకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించినా గ్రామాల్లో మాత్రం మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయన్నారు. బెల్ట్ షాపుల పేరుతో యానాం మందుతో పాటు గంజాయి, సారా అమ్మకాలూ జరుగుతున్నాయన్నారు. రూ.2 లక్షలతో లైసెన్స్ పొందిన యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి బెల్ట్ షాపులను నియంత్రించాలని ఆయన కోరారు.

దీపావళి ఆనందాల లోగిలి

- నేడే దీపాల పండగ
- జాగ్రత్తలే శ్రీరామరక్ష

రామచంద్రపురం రూరల్: దీపావళి ఈ పేరు చెప్పగానే చిన్నారుల కళ్లల్లో వెలుగు కనిపిస్తుంది. యువకుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. మహిళల కళ్లల్లో దీపాల కాంతి మెరుస్తుంది. అయితే ఈ ఆనందాల మాటున ప్రమాదాలు పొంచి ఉంటాయి. ఈ ప్రమాదాలలో మన శరీరంలోని భాగాలలో గాయాల బారిన పడేందుకు కళ్లకు 16 శాతం, చేతుల వేళ్లకు 36 శాతం, ముఖం, తల భాగం, చెవులకు 22 శాతం, మోచేతులకు 5 శాతం పొట్ట, నడుములకు 7 శాతం, కాళ్లకు 14 శాతం తదితరాలతో పాటు మొత్తంగా 62 శాతం కాలిన కాయాల పాలయ్యే అవకాశాలు ఉన్నాయని, ప్రమాదాల బారిన పడకుండా పండగ జరుపుకోవడానికి నిపుణులు సూచనలు ఇస్తున్నారు. వారు చెప్పే జాగ్రత్తలతో మీ ఇళ్లు ఆనందాల లోగిళ్లు కావాలని సాక్షి ఆకాంక్ష.



దీపావళి సందర్భంగా అజాగ్రత్తతో శరీరంలో గాయాలు తగిలే అవకాశాల శాతం

చర్మం కాలితే..



టపాసులు కాల్చేటప్పుడు సింథటిక్ వస్త్రాలను ధరించకూడదు. బిగుతుగా ఉండే కాటన్ దుస్తులను మాత్రమే ధరించాలి. కాళ్లకు బూట్లు లేదా చెప్పులు తప్పనిసరిగా ధరించాలి. ప్రమాదవశాత్తూ శరీరం కాలితే వెంటనే చల్లని నీటిని గాయంపై ధారగా పోయాలి. ఐస్ క్యూబ్‌లతో కాపడం పెట్టాలి. గాయమైన చోట సోఫ్రామైసిన్ తదితర ఆయింట్‌మెంట్‌ను పూయాలి. బొబ్బలు వస్తే వాటిని చిదమకూడదు. గాయం తీవ్రంగా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

– టీపీ అనిల్‌కుమార్, ఎండీ, డెర్మటాలజీ, గొల్లల మామిడాడ

అతి శబ్దాలకు దూరంగా ఉండండి



చెవిలోని కర్ణభేరి అతి సున్నితంగా ఉంటుంది. ఇది కేవలం 60 డెసిబుల్స్ శబ్దాలను మాత్రమే భరించగలుగుతుంది. బాంబులు ఎక్కువ శబ్దం చేయాలనే ఉద్దేశంతో తయారీదారులు 80 నుంచి 90 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దం కలిగించే వాటిని తయారు చేస్తారు. కాబట్టి బాంబులు కాల్చే సమయంలో సాధ్యమైనంత దూరంగా ఉండాలి.

– ఏవీ క్రాంతి కిరణ్, ఈఎన్‌టీ స్పెషలిస్ట్, రామచంద్రపురం

అప్రమత్తంగా ఉండాలి



టపాసులు కాల్చే సమయంలో ఇసుక, నీళ్లు నింపిన బకెట్లను అందుబాటులో ఉంచుకోవాలి. పిల్లలు కాకర పువ్వొత్తులు, ఇతర బాణసంచా కాల్చి వాటిని వాటిని విసిరివేయడం సహజం. దీనిని పెద్దలు తప్పక నిరోధించాలి. లేదంటే వాటికి ఉన్న నిప్పు కారణంగా ఇళ్లల్లో ఉండే దుస్తులు, వలప, ఇతర సామగ్రి అంటుకుని భారీ అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు. టపాసులు కాల్చే పిల్లలు, పెద్దలు తప్పని సరిగా కాటన్ వస్త్రాలనే ధరించాలి.

– సంసాని నాగేశ్వరరావు, ఫైర్ ఇన్‌స్పెక్టర్, రామచంద్రపురం

ఎక్కువ వెలుగును నేరుగా చూడొద్దు



దీపావళి రోజున ఎక్కువ వెలుగును దగ్గరగా చూడడం అస్సలు మంచిది కాదు. వెలుగులు విరజిమ్మే టపాసులకు సాధ్యమైనంత దూరంగా ఉండి చూడాలి. లేకుంటే చూపు దెబ్బతినే ప్రమాదంతో పాటు పాక్షిక లేదా తాత్కాలిక అంధత్వం సంభవించే ప్రమాదం ఉంది. బాంబులు కాల్చే సమయంలోనూ చాలా జాగ్రత్తలు పాటించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ కంటికి దగ్గరగా టపాసులు కాల్చకూడదు. అలా చేస్తే టపాసుల్లో వాడే రజను, ఇసుక వంటికి కంటి నల్లగుడ్డును దెబ్బతీసే ప్రమాదం ఉంది. వీలైతే కళ్లజోడు ధరిస్తే మంచిది. ఏదైనా ప్రమాదం జరిగితే ముందుగా కళ్లను పరిశుభ్రమైన నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల ప్రమాదం తీవ్రత తగ్గుతుంది మరీ ప్రమాదకరంగా ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

– బి. శ్రీనివాసరావు, ఐ స్పెషలిస్ట్ సివిల్ సర్జన్, ప్రభుత్వ హాస్పిటల్, రాజమహేంద్రవరం

నిబంధనలు పాటిస్తూ బాణసంచా విక్రయాలు

కపిలేశ్వరపురం: నిబంధనలు మేరకే దీపావళి సామగ్రి విక్రయ దుకాణాలను నిర్వహించుకోవాలని తహసీల్దార్ చిన్నారావు అన్నారు. మండలంలోని అంగరలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన బుధవారం పరిశీలించారు. దుకాణాలు నిర్వహించే వారు ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి రెండు దుకాణాల మధ్య మూడు అడుగుల దూరం ఉండేలా ఏర్పాటు చేసుకోవాల్సన్నారు. వినియోగదారులు దీపావళి రోజున కాటన్ దుస్తులు ధరించుకోవడం సురక్షితమన్నారు. చిన్నారులు పట్ల కుటుంబ సభ్యులు విధిగా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

దీపావళి సందడి



ద్రాక్షారామలో బాణసంచా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

రామచంద్రపురం: దీపావళి కొనుగోళ్లతో నియోజకవర్గంలో సందడి నెలకొంది. రామచంద్రపురం పట్టణంతో పాటు రామచంద్రపురం రూరల్, కె.గంగవరం మండలం, కాజులూరు మండలాల్లో ప్రజలు గురువారం దీపావళి పురస్కరించుకుని బుధవారం దీపావళి బాణసంచా దుకాణాలకు పోటెత్తారు. చిన్నారుల కోసం చిచ్చుబుడ్లు, మతాబులు, పెద్దలకు టపాసులు కొనుగోలు చేశారు. మహిళలు దీపాల కోసం ప్రమిదలు, కొవ్వొత్తులు కొనుగోలు చేశారు. పండగ పురస్కరించుకుని పూల దుకాణాలు, పండ్ల దుకాణాల కొనుగోలుదారులతో కళకళలాడాయి.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి



దుగ్గుదుర్రు సభలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

కాజులూరు: గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. దుగ్గుదుర్రులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం మంత్రి ప్రారంభించారు. సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి ఆధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాటాడుతూ పల్లెలే దేశ ప్రగతికి పట్టుగొమ్మలని గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికాయుతంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలోని పలు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, బీజేపీ కోఆర్డినేటర్లు పోలిశెట్టి చంద్రశేఖర్, దూడల శంకరనారాయణ, మాజీ సర్పంచ్ మాత స్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొప్పుశెట్టి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' కల్పనే ధ్యేయంగా పనుల గుర్తింపు



కోరుమిల్లి ఉపాధి గ్రామ సభలో మాట్లాడుతున్న ఉపాధి ఏపీఓ రవికిరణ్

కపిలేశ్వరపురం: గ్రామాల్లో పేదలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ఎన్ఆర్ఈజీఎస్‌లో పనుల గుర్తింపును చేపడుతున్నట్టు ఏపీఓ రవికిరణ్ అన్నారు. మండలంలోని కోరుమిల్లి, కాలేరు గ్రామాల్లో బుధవారం ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. అయా పంచాయతీల సర్పంచులు ఆచంట సత్యనారాయణ, దాయం కావేరి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో రైతులు పలు ప్రతిపాదనలను చేశారు. కోరుమిల్లిలో రూ.58 లక్షల అంచనా వ్యయంతో 40 ఉపాధి పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. కాలేరులో రూ.45 లక్షల అంచనా వ్యయంతో 40 ఉపాధి పనులు చేపట్టేందుకు ఉన్నతాధికారుల ఆమోదానికి నివేదించనున్నట్టు ఏపీఓ తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పండగను ప్రమాదం కానివ్వకండి

కాజులూరు: దీపావళి అంటే పిల్లా, పెద్దా అందరూ ఆనందంగా జరుపుకొనే పండుగ అని అయితే జాగ్రత్తలు పాటించకుంటే పండగ ప్రమాదంగా మారే పరిస్థితులు ఏర్పడతాయని కాకినాడ రూరల్ సీఐ డి.చైతన్యకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో సీఐ చైతన్యకృష్ణ పర్యటించి మందుగుండు సామగ్రి విక్రయించే దుకాణాలను పరిశీలించారు. దుగ్గుదుర్రులో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మండలంలో గొల్లపాలెం నుంచి ఐదు షాపులకు, కాజులూరులో నాలుగు షాపులకు, జగన్నాథగిరిలో ఒక షాపునకు, దుగ్గుదుర్రులో ఒక షాపును, కుయ్యేరులో ఒక షాపునకు అనుమతులు వచ్చాయన్నారు. బాణసంచా విక్రయించే సమయంలో వ్యాపారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, మందుగుండు కాల్చే సమయంలో స్థానికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా మందుగుండు నిల్వలు చేసి ఉంచితే తమకు సమాచారమందించి సహకరించాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతూ నిందితులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం.మోహన్‌కుమార్, ఫైర్‌స్టేషన్ సిబ్బంది సీఐ చైతన్యకృష్ణ వెంట ఉన్నారు.

కార్తికానికి భీమేశ్వరాలయం ముస్తాబు



ప్రత్యేక అలంకరణలో మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి (ఫైల్)



ద్రాక్షారామ భీమేశ్వరాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బారికేడ్లు

రామచంద్రపురం రూరల్: దక్షిణ కాశీగా, పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా, త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాల్లో 12వ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామివారి ఆలయం కార్తికమాసంలో ప్రత్యేక శోభను సంతరించుకుంటుంది. రాష్ట్రం నలుమూల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు లక్షలాదిగా స్వామివారి దర్శనానికి తరలి వస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈఓ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని పర్యవేక్షణలో బారికేడ్ల నిర్మాణం, వృద్ధులు, మహిళలు, చంటి పిల్లలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తికమాసం మొత్తం ప్రత్యేకంగా కార్తిక సోమవారాల్లో ఆలయానికి తెల్లవారుజాము నుంచీ భక్తులు పోటెత్తుతారు. ఆలయ ప్రాంగణంలోని సప్త గోదావరీ నదిలో స్నానమాచరించి భీమేశ్వరస్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మాణిక్యాంబా అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించుకుంటారు.

ఎలా చేరుకోవాలి..

ద్రాక్షారామ భీమేశ్వరాలయం జిల్లా కేంద్రమైన కాకినాడ నుంచి 28 కిలోమీటర్లు, రాజమహేంద్రవరం నుంచి 50 కిలోమీటర్లు, అమలాపురం నుంచి 25 కిలోమీటర్లు, సామర్లకోట నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంది. అన్నిచోట్ల నుంచి ఆర్టీసీ బస్సులు అధికంగానే ఉంటాయి. ఇవి కాక ప్రైవేటు వాహనాలు కూడా భక్తులను చేరవేస్తుంటాయి.

భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి



కార్తిక మాసంలో మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామివారిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు మంచినీరు, చిన్నారులకు పాలు అందజేసే ఏర్పాట్లు చేశాం. మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఆలయంతో పాటు పైండా వారి అన్నసత్రంలోను ఉచిత అన్నదానం జరుగుతుంది.

– అల్లు వెంకట దుర్గాభవాని, ఆలయ ఈఓ, దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అభిషేక్ ఎంపిక



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అభిషేక్

రామచంద్రపురం: మలికిపురంలో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మోడరన్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థి బోను అభిషేక్ స్కూల్ గేమ్స్ లెవెల్‌లో టీమ్ విన్నర్ గాను, వ్యక్తిగత విభాగంలో స్టేట్ లెవెల్‌లో రన్నర్‌గా నిలిచి సత్తా చాటినట్లు ఈ స్కూల్ అధినేత మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. అభిషేక్ నవంబర్ 17 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అభిషేక్‌ను పలువురు అభినందించారు.

ప్రధానోపాధ్యాయుడికి సత్కారం



కూళ్లలో ప్రధానోపాధ్యాయుడు కేవీవీ సత్యనారాయణను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కె.గంగవరం: మండలంలోని కూళ్ల జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేవీవీ సత్యనారాయణ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. గడచిన 42 ఏళ్లుగా అందించిన సేవలను కొనియాడారు. రామచంద్రపురం పట్టణంలోనిరామానుజన్ గణిత అకాడమీని స్థాపించి గణిత శాస్త్ర వ్యాప్తికి ఆయన కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు.

వెంటూరులో వైభవంగా లక్ష బిల్వార్చన



వెంటూరు సోమేశ్వరాలయంలో లక్ష బిల్వార్చన

రాయవరం: మండలంలోని వెంటూరు పార్వతీ సమేత సోమేశ్వరాలయంలో బుధవారం వైభవంగా లక్ష బిల్వార్చన నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకుని, మాస శివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. కమిటీ సభ్యులు తటవర్తి రాఘవరాజు, దువ్వూరి రామారావు, వెంకట్రావు, కుమార్ తదితరుల ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన చేశారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. వెంటూరు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

భీమేశ్వరాలయ ప్రాంగణంలో వ్యక్తి మృతి

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసిన ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పక్కన సిమెంటు బల్లపై బుధవారం సుమారు 33 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం అతడు తనకు కొంచెం అనారోగ్యంగా ఉందని తెలిపాడన్నారు. కాసేపు కూర్చుని వెళ్లిపోతానన్నాడని అయితే 9 గంటల ప్రాంతంలో చూస్తే చనిపోయి ఉన్నాడన్నారు. ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ దృష్టికి తీసుకుని వెళ్లగా అతడిని అంగర గ్రామానికి చెందిన ముద్రగడ చంద్రశేఖర్‌గా గుర్తించి అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గత కొంత కాలంగా అతని అత్తగారి ఊరు అయిన సుందరపల్లిలోనే ఉంటున్నాడని తెలియవచ్చింది. అతని సోదరుడు, బంధువులు రాగా ద్రాక్షారామ పోలీసులు మృతదేహాన్ని అప్పగించారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



అంగర రెవెన్యూ గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చిన్నారావు

కపిలేశ్వరపురం: భూ యాజమానుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామాల్లో భూ సర్వే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ చిన్నారావు అన్నారు. మండలంలోని అంగరలో బుధవారం భూముల రీసర్వే గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రెవెన్యూ అనుబంధ శాఖల అధికారులు భూ యాజమానుల నుంచి అర్జీలను స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోగా అర్జీల్లో పేర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆర్‌వీవీఎం ఈశ్వరరావు, నాయకులు పుత్సల శ్రీనివాస్, గ్రామ రైతులు, భూ యజమానులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదం

కాజులూరు: గత రీ సర్వేలో జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు మండల గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడుతున్నాయని మండల తహసీల్దార్ ఎల్.శివకుమార్ అన్నారు. మంజేరులో బుధవారం సర్పంచ్ గుంటూరి అప్పారావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల గ్రామాల్లో గత ఏడాది రెవెన్యూ సిబ్బంది సమగ్ర భూ సర్వేపై నిర్వహించారన్నారు. దీనిలో తలెత్తిన చిన్న, చిన్న సమస్యల పరిష్కారానికి రైతులు మండల కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారులే గ్రామాలకు వచ్చి పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వి.వేగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ ముమ్మిడివరపు శ్రీనివాసరావు, మండల సర్వేయర్ ఎంపీఎస్ఎస్ మూర్తి, పలువురు రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రూ.3.50 కోట్ల అభివృద్ధి పనుల రద్దు



మున్సిపల్ సమావేశంలో చైర్‌పర్సన్ శ్రీదేవి, కమిషనర్ నాయుడు

రామచంద్రపురం: గత ప్రభుత్వంలో వివిధ పథకాల నుంచి రూ.3.50 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను రద్దు చేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. మొత్తం 14 అంశాలను సభ్యుల ఆమోదం కోసం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 8వ అంశంగా ఉన్న గత ప్రభుత్వంలో రుడా, ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు, మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుంచి కేటాయించిన రూ.3.50 కోట్లతో చేసే 59 పనులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిల్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి సభ్యులు ఆమోదం తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో ఏ రక్షిత మంచినీటి సరఫరాకు రూ.16.50 లక్షలు ఖర్చు అవుతుందని, తాగునీటి కనెక్షన్ల ధరవత్తును పెంచే ప్రతిపాదనపై పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయగా వాటర్‌బైలాను రూపొందించేందుకు ఆమోదం తెలిపారు. 19, 20 వార్డుల్లో ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు తొలగించేందుకు వచ్చిన అభ్యర్థనపై కౌన్సిల్‌లో చర్చ జరిగింది. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఫిర్యాదుల మేరకు ఆక్రమణలు తొలగించేటప్పుడు పట్టణ మాస్టర్‌ప్లాన్ ప్రకారం అమలు చేయాలని సూచించారు. కమిషనర్ ఎంఏపీ నాయుడు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం అధికారులు

ఎ.శాంతి	మండల ప్రత్యేకాధికారి	9154409527
చిన్నారావు	తహసీల్దార్	8008803196
వెంకటేశ్వరరావు	డిప్యూటీ తహసీల్దార్	9441814301
కేవీఎన్ రమేష్‌కుమార్	ఏఓ, వ్యవసాయ శాఖ	8331056560
డా.పీఎస్ఎస్‌డి రత్నకుమారి	వైద్యాధికారి, అంగర	9247861182
డా.కె.విజయదీపిక	వైద్యాధికారి అచ్యుతాపురం	9182650968
డా.సీహెచ్.రాకేష్ కృష్ణ చౌదరి	వైద్యాధికారి, వాకతిప్ప	9742129535
కె.తాతారావు	ఎంఈఓ, విద్యాశాఖ	9492479542
కె.శ్రీనివాసరెడ్డి	ఏఈ, హౌసింగ్	7093930492
వీరభద్రరాజు	ఆర్‌డబ్ల్యూఎస్	9440387471
ఎన్.శాలెంరాజు	ఏఈ విద్యుత్ శాఖ	9440812645
డా.సీహెచ్.ఇందుప్రియ	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, కేపీపురం	9059032457
డా.వీవీరమణమూర్తి	వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, అంగర	9989789978
అధికారి గజలక్ష్మి	సీడీపీఓ మండపేట ప్రాజెక్ట్, ఐసీడీఎస్	8500758785
త్రిమూర్తులు	ఏఈ ఇరిగేషన్ ఆలమూరు సెక్షన్	9989329772
సుబ్రహ్మణ్యం	ఏఈ ఇరిగేషన్ కోటిపల్లి సెక్షన్	9908484824
అజీజ్	ఏఈ, ఇరిగేషన్ రామచంద్రపురం సెక్షన్	8500786756
వి.సుజాత	ఏఈ, ఇరిగేషన్ ద్రాక్షారామ సెక్షన్	7702322777
దొరరాజు	సీఐ, మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రైయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్‌బీ, ఆర్సీపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్‌డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావు	ఎండోమెంట్ అధికారి	9908792945
పేపకాయల భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్‌వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావ	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210